నేడు ప్రజావాణి

కేపీహెచ్‌బీకాలనీ, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): జీహెచ్‌ఎంసీ కూకట్‌పల్లి జోనల్ కార్యాలయంతో పాటు కూకట్‌పల్లి, మూసాపేట్ సర్కిల్ కార్యాలయాల్లో సోమవారం ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్టు అధికారులు తెలిపారు. జీహెచ్‌ఎంసీకి సంబంధించిన రోడ్లు, ఫుట్‌పాత్ ఆక్రమణలు, అక్రమ నిర్మాణాలు, పారిశుధ్యం, దోమల బెడద, వీధిదీపాలు, ఇతర ఏ సమస్యలు ఉన్నా జడ్సీ డీసీలకు రాతపూర్వకంగా ఫిర్యాదు చేయవచ్చని వారు తెలిపారు. ఆయా కార్యాలయాల్లో జరిగే ప్రజావాణిలో డిప్యూటీ కమిషనర్లు, జోనల్ కమిషనర్‌తో పాటు సంబంధిత అధికారులు అందుబాటులో ఉంటారని వారు చెప్పారు.



రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గ సభ్యులు

రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక

కేపీహెచ్‌బీకాలనీ, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): వివేకానందనగర్ కాలనీ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా చంద్రారెడ్డి ఎన్నికయ్యారు. ఈ మేరకు ఆదివారం కాలనీ సర్వ సభ్య సమావేశాన్ని యోగా హాల్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. నూతన ఉపాధ్యక్షుడిగా సత్యనారాయణ, కార్యదర్శిగా ఎన్‌వీ సూర్యప్రకాశరావు, కోశాధికారిగా వెంకటేశ్వర్‌రెడ్డి, డైరెక్టర్లుగా రవికుమార్, కేఎస్ఎన్ రాజు, కమలాకర్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, రాజయ్య, శంకర్‌రావు, నారాయణ్‌పటేల్ ఎన్నికయ్యారు. నూతన అధ్యక్షుడు చంద్రారెడ్డి మాట్లాడుతూ అందరిని సమన్వయం చేసుకుంటూ కాలనీ అభివృద్ధికి కృషి చేస్తానని చెప్పారు. తన నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



రక్తదాన శిబిరంలో పాల్గొన్న జనసేన నాయకుడు ప్రేమ్‌కుమార్

కేపీహెచ్‌బీలో రక్తదాన శిబిరం

కేపీహెచ్‌బీకాలనీ, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ జన్మదినాన్ని పురస్కరించుకుని ఆయన అభిమానులు ఆదివారం కేపీహెచ్‌బీ ఫంక్షన్ హాల్‌లో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ కూకట్‌పల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి ముమ్మారెడ్డి ప్రేమ్‌కుమార్ మాట్లాడుతూ, రక్తదానం ప్రాణదానంతో సమానమని, ఆరోగ్య వంతులైన ప్రతి ఒక్కరూ మూడు నెలలకొకసారి రక్తదానం చేయాలని సూచించారు.

నాజరెన్ గ్రామర్ స్కూల్ కమిటీని ధ్రువీకరించాలి

● దళిత క్రైస్తవ సంఘం నాయకులు

కూకట్‌పల్లి, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): నాజరెన్ గ్రామర్ స్కూల్ కమిటీని సొసైటీ చట్ట ప్రకారం ధ్రువీకరించాలని దళిత క్రైస్తవ సంఘం నాయకులు జేఆర్ సురేశ్, ఓబులేశ్‌లు కోరారు. కూకట్‌పల్లి ప్రశాంత్‌నగర్ జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయ సమీపంలో ఆదివారం వారు విలేకరులతో మాట్లాడారు. 2018లో కమిటీ సభ్యులను మచ్చిక చేసుకున్న జోజ్ లక్ష్మారెడ్డి 2025లో అమెండ్‌మెంట్స్‌ను ఫోర్జరీ సంతకాలతో కూకట్‌పల్లిలోని జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయంలో అందించారని అన్నారు. జిల్లా రిజిస్ట్రార్ సొసైటీ అమెండ్‌మెంట్స్‌ను తాత్కాలికంగా నిలుపదల చేసి అక్రమార్కులకు పరోక్షంగా సహకరిస్తున్నారని వారు ఆరోపించారు. సొసైటీ సభ్యులు ఇప్పటికే సుమారు రూ.94లక్షల నిధులు దుర్వినియోగం చేశారని, సమగ్ర విచారణ చేసి సొసైటీకి న్యాయం చేయాలని వారు కోరారు.

వడ్డెరుల సంక్షేమానికి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి



మాట్లాడుతున్న తెలంగాణ రాష్ట్ర వడ్డెర సంఘం చైర్మన్ శివరాత్రి ఐలమల్లు

రాంనగర్, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): వడ్డెరుల సంక్షేమానికి వెయ్యి కోట్లతో ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని తెలంగాణ రాష్ట్ర వడ్డెర సంఘం చైర్మన్ శివరాత్రి ఐలమల్లు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వడ్డెరులను బీసీ జాబితా నుంచి ఎస్టీ జాబితాలో చేర్చాలన్నారు. ఆదివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర వడ్డెర సంఘం చారిటబుల్ ట్రస్ట్ గౌరవ అధ్యక్షుడు పిట్ల మల్లేష్ ఆధ్వర్యంలో వడ్డెర సంఘం వార్షిక సభ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పనులలో వడ్డెర కాంట్రాక్టర్లకు 25 శాతం కేటాయించాలని తదితర డిమాండ్లను నేరవేర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం నేతలు వేముల శ్రీనివాస్, శివరాత్రి మల్లేష్, బోదాసు నర్సింహ, దేవదాసు వెంకటేష్, ఉమ, రాజమ్మ, పద్మ, శారద తదితరులు పాల్గొన్నారు.



నియామకపత్రం అందజేస్తున్న జైళ్ల శాఖ డీజీ డాక్టర్ సౌమ్య మిశ్రా

ఖైదీల్లో పరివర్తనకే డీ-అడిక్షన్ కేంద్రాలు

● జైళ్ల శాఖ డీజీ సౌమ్య మిశ్రా

సైదాబాద్, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): నేరాలకు పాల్పడి జైలుకు వచ్చిన వారిలో పరివర్తన తీసుకురావడమే లక్ష్యంతో జైళ్లలో డీ-అడిక్షన్ కేంద్రాలు ఏర్పాటు చేశామని జైళ్ల శాఖ డీజీ డాక్టర్ సౌమ్య మిశ్రా అన్నారు. నెల రోజుల శిక్షణ పూర్తి చేసుకున్న డీ-అడిక్షన్ సెంటర్ల సిబ్బందికి ఆదివారం చంచల్‌గూడ జైళ్లశాఖ సీకా కార్యాలయం హాల్‌లో నియామకపత్రాలను అందజేశారు. మత్తుకు బానిసైన ఖైదీలకు వైద్య చికిత్స, కౌన్సిలింగ్‌ల ద్వారా మంచి పౌరులుగా తీర్చిదిద్దే లక్ష్యంగా నాలుగు కేంద్ర కారాగారాలలో డీ-అడిక్షన్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఖైదీలు శిక్ష పూర్తి చేసుకుని బాహ్య ప్రపంచంలో వేళ్లే సమయానికి సత్ప్రవర్తన కలిగిన వారిగా తయారు చేసి సమాజానికి అందించే లక్ష్యం కోసం సిబ్బంది కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో జైళ్ల శాఖ ఐజీ మురళీబాబు, చంచల్‌గూడ జైలు సూపరింటెండెంట్ నవాబ్ శివకుమార్ గౌడ్, సీకా ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. సైదాబాద్‌లోని జువనైల్ హోం డీ అడిక్షన్ సెంటర్, ధూల్‌పేట ఎక్సైజ్ స్టేషన్, ఆశా హాస్పిటల్ బంజారాహిల్స్, ఎర్రగడ్డ మానసిక చికిత్సాలయం, బస్తీలను సందర్శించారు.

కంప్యూటర్ శిక్షణ పూర్తి చేసుకున్న వారికి సర్టిఫికెట్లు

గచ్చిబౌలి, ఆగస్టు 31(ఆంధ్రజ్యోతి): గచ్చిబౌలి డీఎల్ఎఫ్ బిల్డింగ్‌లోని సైబేజ్ సాఫ్ట్‌వేర్ కంపెనీ కార్పొరేట్ సామాజిక బాధ్యతలో భాగంగా సైబేజ్ ఖుష్బు ప్రోగ్రాం నిర్వహించింది. ఇందులో భాగంగా ఎస్‌వీఆర్ అనంత ఆదిత్య ఫౌండేషన్ వారితో కలిసి పది, ఇంటర్, డిగ్రీ చదివిన వారికి ఉచిత కంప్యూటర్ శిక్షణ ఇచ్చారు. రెండు నెలల పాటు శిక్షణ పూర్తిచేసుకున్న వారికి ఆదివారం సైబేజ్ కంపెనీ మేనేజర్ రవిశర్మ సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో సురేష్, ధనుంజయ్, విజయలక్ష్మి, సమీన, షోయబ్, సానియా పాల్గొన్నారు.



వివేకానందనగర్‌లో గణనాథుడి పూజలో పాల్గొన్న టీపీసీసీ ఉపాధ్యక్షుడు బండి రమేశ్



బాలానగర్ హెచ్ఏఎల్ టౌన్‌షిప్‌లో పూజలో పాల్గొన్న ఐఎన్‌టీయూసీ అధ్యక్షుడు కర్క నాగరాజు



మూసాపేటలో వీర సావర్కర్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలోని గణనాథుడిని దర్శించుకున్న ఎంపీ రాజేందర్



కూకట్‌పల్లి డివిజన్: వినాయక పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే కృష్ణారావు, కార్పొరేటర్ సత్యనారాయణ

జయములివ్వు.. బొజ్జ గణేశా

కూకట్‌పల్లి జోన్ బృందం, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): సకల గణాలకు అధిపతి అయిన ఆ వినాయకుడి కరుణ కటాక్షాలతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సంతోషంగా ఉండాలని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ ఆకాంక్షించారు. కూకట్‌పల్లి నియోజకవర్గంలో వినాయక నవరాత్రులు కనుల పండువగా కొనసాగుతున్నాయి. గణపతి ఆరాధనలో పిల్లల నుంచి పెద్దల వరకు పాల్గొని భక్తి భావాన్ని ప్రదర్శిస్తున్నారు. ఆదివారం కూకట్‌పల్లిలోని పలు వినాయక మండపాలను ఎమ్మెల్యే కృష్ణారావు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండపాల నిర్వాహకులు ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించారు. మూసాపేట డివిజన్ ఆంజనేయనగర్ హనుమాన్ చౌక్‌లో వీర సావర్కర్ గణేశ్ మండలి వారు ఏర్పాటుచేసిన గణనాథుడిని, ఫతేనగర్ శివాలయం రోడ్డు వద్ద వినాయకయూత్ అసోసియేషన్ వారు ఏర్పాటు చేసిన గణనాథుడిని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ దర్శించుకున్నారు. వివేకానందనగర్ డివిజన్ ఏఎస్‌రాజునగర్, రామకృష్ణనగర్‌లో వినాయక మండపాల వద్ద పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదే విధంగా ధర్మారెడ్డి కాలనీ ఫేజ్-1లోని దండమూడి శోభనాద్రి గణేష్ ఉత్సవ కమిటీ వారు ఏర్పాటు చేసిన గణనాథుడిని ఏపీ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, అట్లూరి దీపక్ చౌదరి దర్శించుకున్నారు. కాగా ఆదివారం కేపీహెచ్‌బీ ఆరోఫేజ్ మహావీర్ అసోసియేషన్, బాలాజీనగర్ సేవాలాల్‌నగర్ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అన్నదాన కార్యక్రమంలో ఆయా డివిజన్ల కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, ఇతర పార్టీల నాయకులు పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు జూపల్లి సత్యనారాయణ రావు, మాధవరం రోజాదేవి, కొడిచెర్ల మహేందర్, ముద్దాపురం కృష్ణాగౌడ్, ముద్దం నర్సింహయాదవ్, ఆవుల రవీందర్, పండాల సతీష్, మందాడి శ్రీనివాస రావు, టీపీసీసీ ఉపాధ్యక్షుడు బండి రమేశ్, నాయకులు గణేష్‌నేత, యుగంధర్‌రెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వడ్డెపల్లి రాజేశ్వర్‌రావు పాల్గొన్నారు.

● ఏఎస్‌రాజునగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద ఆదివారం లడ్డూ వేలం నిర్వహించారు. వేలం పాటలో రూ.1.90లక్షలకు శిరీష, సంధ్య, సురేఖ, సంతోషి, స్వాతి, శ్రీవల్లి, రమ్య, ప్రియాంక, రిషిక మిత్ర బృందం లడ్డూను దక్కించుకున్నారు.



బాలానగర్‌లో గణనాథుడి పూజలో పాల్గొన్న కార్పొరేటర్ రవీందర్



శ్రీరాంనగర్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో హోమం కార్యక్రమంలో పాల్గొన్న కాలనీ అధ్యక్ష, కార్యదర్శులు కృష్ణారావు, తిరుపతి, భక్తులు



ఓల్డుబోయినపల్లి భవానీనగర్‌లో అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న బీజేపీ నాయకులు తిరుపతి



వివేకానందనగర్ మాధవరంనగర్ బ్లాక్-ఏ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుడి పూజలో పాల్గొన్న కార్పొరేటర్ రోజాదేవి



వివేకానందనగర్ డివిజన్ ఏఎస్‌రాజునగర్‌లో గణనాథుడి పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే గాంధీ



కేపీహెచ్‌బీ నాలుగో ఫేజ్‌లో గణనాథుడి పూజలో పాల్గొన్న కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు



ధర్మారెడ్డి కాలనీ ఫేజ్-1లోని గణనాథుడిని దర్శించుకున్న ఏపీ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము



రెయిన్‌బో విస్టాస్ రాక్ గార్డెన్‌లోని గణేష్ ఉత్సవాల్లో పాల్గొన్న గేటెడ్ కమ్యూనిటీ నివాసితులు



బాలాజీనగర్ ఎంఐజీలో ఏర్పాటు చేసిన బొజ్జ గణపయ్య అన్నదానంలో పాల్గొన్న మహిళలు



శంషీగూడ సాయిచరణ్ కాలనీలో పూజలందుకుంటున్న వినాయకుడు



ఫతేనగర్‌లో గణనాథుడిని దర్శించుకున్న కార్పొరేటర్ పండాల సతీష్‌గౌడ్



ఏఎస్‌రాజునగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేలం పాటలో లడ్డూను దక్కించుకున్న శిరీష మిత్ర బృందం

శతాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహిద్దాం

● పీవీఆర్ మున్సిపల్ హైస్కూల్ పూర్వ విద్యార్థులు

కేపీహెచ్‌బీకాలనీ, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): ఒంగోలు పీవీఆర్ మున్సిపల్ హైస్కూల్ శతాబ్ది ఉత్సవాలను చరిత్రలో నిలిచిపోయేలా ఘనంగా నిర్వహించాలని ఆ పాఠశాల పూర్వ విద్యార్థులు తీర్మానించారు. ఈ మేరకు ఆదివారం కేపీహెచ్‌బీ రావూస్ ఈఎన్‌టీ హాస్పిటల్ ఆడిటోరియంలో ప్రీ మీట్ నిర్వహించారు. ఒంగోలు పీవీఆర్ స్కూల్‌లో చదివిన వారు దేశ, విదేశాల్లో ఉన్నత స్థాయిల్లో ఉండడం ఎంతో గర్వంగా ఉందన్నారు. అనంతరం 1925-2025లో పదో తరగతి పూర్తి చేసుకున్న సుమారు 150 మంది పూర్వ విద్యార్థులు సమావేశమై శతాబ్ది ఉత్సవాల పోస్టరును ఆవిష్కరించారు. ఉత్సవాల నిర్వహణ కమిటీలను ప్రకటించారు. ప్రీ మీట్ కన్వీనర్‌గా వీరప్రతాప్, కోకన్వీనర్‌గా బేతంశెట్టి హరిబాబు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ డీజీపీ నండూరి సాంబశివరావు, రిటైర్డ్ డీఐజీ తోట వెంకటరావు, సినీ రచయిత మరుధూరి రాజా, డా.రావు, జర్నలిస్ట్ శివాజీ, ఆదిపూడి గాయత్రీ ప్రసాద్, రఘురాం, డా.పేర్ల తుని, నారా చాణక్య, శ్రీవల్లి, రాజ్యలక్ష్మి, సీతాపద్మ, అరుణ తదితరులు పాల్గొన్నారు.



శతాబ్ది ఉత్సవాల పోస్టరును ఆవిష్కరిస్తున్న పూర్వ విద్యార్థులు



బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వడ్డేపల్లి రాజేశ్వరరావును హౌస్ అరెస్టు చేసిన పోలీసులు



వివేకానందనగర్‌లో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీజేపీ నాయకులు

రాహుల్ గాంధీ క్షమాపణ చెప్పాలి

● బీజేపీ నాయకుల డిమాండ్

● రాహుల్‌గాంధీ వ్యాఖ్యలపై పార్టీ నేతల నిరసన

హైదర్‌నగర్, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): బిహార్‌లో కాంగ్రెస్ నేతలు ప్రధాని మోదీని, ఆయన తల్లిని దూషించినందుకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ క్షమాపణ చెప్పాలని స్థానిక బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. ప్రధాని మోదీ తల్లిపై చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ రాష్ట్ర పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు నిరసన కార్యక్రమంలో పాల్గొనేందుకు వెళ్తున్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వడ్డేపల్లి రాజేశ్వరరావును కూకట్‌పల్లి పోలీసులు ఆదివారం హౌస్ అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరికీ నిరసన తెలిపే హక్కు ఉంటుందని అన్నారు. అసభ్యకర వ్యాఖ్యలు చేసిన రాహుల్ గాంధీపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

రాహుల్ దిష్టిబొమ్మ దహనం..

రాహుల్ గాంధీ వ్యాఖ్యలకు నిరసనగా వివేకానందనగర్ డివిజన్ అధ్యక్షుడు డాక్టర్ వంశీరెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర మాజీ అధికార ప్రతినిధి నరేష్ మాట్లాడుతూ, బిహార్ ఎన్నికల ప్రచారంలో రాహుల్ గాంధీ ప్రధాని మోదీ తల్లిపై చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నామని, రాహుల్ వెంటనే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. రంగారెడ్డి అర్బన్ జిల్లా కార్యదర్శి కల్యాణి, దుర్గాప్రసాద్, నాయకులు సుదర్శన్‌రావు, భాస్కర్‌గౌడ్, గోపాలరావు పాల్గొన్నారు.



ఐడీఎల్ ట్యాంక్ వద్ద నిమజ్జన దృశ్యాలు

గంగమ్మ ఒడికి గణనాథులు

కేపీహెచ్‌బీకాలనీ, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): ఉత్సవ కమిటీలు, యూత్ కమిటీలు, అపార్టుమెంట్లలో కొలువుదీరిన గణనాథులు ఆదివారం గంగమ్మ ఒడికి చేరుకున్నాయి. ఆదివారం కూకట్‌పల్లి ఐడీఎల్ ట్యాంక్ వద్ద గణనాథులను నిర్వాహకులు నిమజ్జనం చేశారు. వినాయక నిమజ్జన ప్రక్రియను చూసేందుకు భక్తులు అధిక సంఖ్యలో ఐడీఎల్ ట్యాంకు వద్దకు వచ్చారు. బైబై గణేశా అంటూ నిమజ్జన వేడుకలను తమ సెల్‌ఫోన్లలో ఫొటోలు, వీడియోలు తీసుకున్నారు.

కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు



కేపీహెచ్‌బీకాలనీ, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు (కిలో, రూపాయల్లో) ఇలా ఉన్నాయి. వంకాయ 45, టమాటా 33, బెండకాయ 45, పచ్చిమిర్చి 40, బజ్జి మిర్చి 40, కాకరకాయ 23, బీరకాయ 40, క్యాబేజీ 15, బీన్స్ 50, క్యారెట్ 47, గోబిపువ్వు 25, దొండకాయ 40, చిక్కుడు కాయ 45, గోరు చిక్కుడు 35, బీట్‌రూట్ 25, క్యాప్సికం 50, ఆలుగడ్డ 23, కీర 18, దోసకాయ 23, సొరకాయ 20, పొట్లకాయ 35, కంద 40, ఉల్లిపొరక 35, ఉల్లిగడ్డ 24, అరటి కాయ 10-12, చామగడ్డ 25, ముల్లంగి 6-8, చిలగడదుంప 40, గుమ్మడికాయ 30, నిమ్మకాయలు 16-20, మునగకాయలు 4-5, పచ్చిబఠాణి 40, బొప్పాయి 40, పుట్టగొడుగులు 40, ఎండుమిర్చి 160, అల్లం 120, వెల్లుల్లి 160, చింతపండు 160, పండుమిర్చి 80, ఉసిరి 105, కరివేపాకు 60, పర్వల్ రూ.60, పల్లి కాయ 60, లోబా 23, ఆ కాకరకాయ 60. పైన పేర్కొన్న ధరలు సోమవారం ఉదయం 9.30 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.

డ్రంకెన్ డ్రైవ్‌లో పట్టుబడిన 12 మందికి జైలు శిక్ష

● 205 మందికి జరిమానా

హైదరాబాద్ సిటీ, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): మద్యం తాగి వాహనాలు నడిపే వారిపై సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ ఉక్కుపాదం మోపుతోంది. ఇటీవల నిర్వహించిన డ్రంకెన్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడిన వారిలో 12 మందికి న్యాయస్థానం జైలు శిక్ష విధించింది. ఈ విషయాన్ని సైబరాబాద్ పోలీసులు ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నెల 25 నుంచి 30 వరకు నిర్వహించిన తనిఖీల్లో మొత్తం 319 కేసులు నమోదు కాగా.. అందులో 217 కేసులను విచారించిన కోర్టు 205 మందికి జరిమానా, 12 మందికి నాలుగు రోజుల పాటు జైలు శిక్ష విధిస్తూ తీర్పునిచ్చిందని వెల్లడించారు. సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోని 16 ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ల పరిధిలో చేపట్టిన స్పెషల్ డ్రైవ్‌లో అత్యధికంగా మియాపూర్‌లో 41, షాద్‌నగర్‌లో 38, రాజేంద్రనగర్, శంషాబాద్‌లో 32 కేసులు నమోదయ్యాయి. మిగతా పోలీస్‌స్టేషన్ల పరిధిలో తక్కువ సంఖ్యలో కేసులు నమోదయ్యాయని పోలీసులు తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లోనూ మద్యం తాగి వాహనాలు నడపొద్దని సూచించారు. తనిఖీల్లో పట్టుబడితే జరిమానాతో పాటు జైలు శిక్ష తప్పదని వారు హెచ్చరించారు.

ఇంజనీరింగ్ అధికారుల సమాచారం

కేపీహెచ్‌బీకాలనీ, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): జీహెచ్‌ఎంసీ కూకట్‌పల్లి, మూసాపేట్ సర్కిళ్ల పరిధిలో ఇంజనీరింగ్ పనుల కోసం అధికారులను వార్డు కార్యాలయాలు లేదా సర్కిల్ కార్యాలయాల్లో కలిసి విన్నవించవచ్చు. కార్యాలయానికి వచ్చే వీలు కాని పక్షంలో ఫోన్‌లోనూ అధికారులను సంప్రదించి సమస్యలను చెప్పవచ్చు.

కూకట్‌పల్లి సర్కిల్

ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్	గోవర్ధన్‌గౌడ్	9154299633
డీఈఈ	నిఖిల్‌రెడ్డి	9701365524
ఓల్డ్‌బోయిన్‌పల్లి ఏఈ	ఆశా	7331189482
బాలానగర్ ఏఈ	సునీల్‌కుమార్	7331170683
కూకట్‌పల్లి ఏఈ	సాయిప్రసన్న	7995007398
వివేకానందనగర్ ఏఈఈ	నిఖిల్	9948152336
డీఈఈ	రమేశ్	9909732030
హైదర్‌నగర్ ఏఈఈ	సీలం రాజీవ్	7995009083

మూసాపేట్ సర్కిల్..

ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్	రమేశ్	9949994029
డీఈఈ	బానోత్ శంకర్	8897507965
కేపీహెచ్‌బీ ఏఈ	రంజిత్	7337367270
బాలాజీనగర్ ఏఈఈ	వర్షిణి	9381121636
అల్లాపూర్ ఏఈ	రంజిత్	7337367270
డీఈఈ	స్రవంతి	9701362691
మూసాపేట్ ఏఈఈ	శైలజ	9347357473

భారీ వాహనాల రాకపోకలపై ఆంక్షలు

మియాపూర్, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): సైబరాబాద్ జాయింట్ సీపీ ఆదేశాల మేరకు గణేష్ నిమజ్జనాల నేపథ్యంలో మియాపూర్ ప్రాంతంలో భారీ వాహనాల రాకపోకలపై పోలీసులు ఆంక్షలు విధించారు. గణనాథులు నిమజ్జనాలకు తరలివేళ్లే క్రమంలో భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యే అవకాశం ఉన్నందున ఆగస్టు 31 నుంచి సెప్టెంబర్ 6వ తేదీ వరకు ఔటర్ రింగ్ రోడ్డు నుంచి మియాపూర్ వరకు ప్రైవేట్ బస్సులు, ఇతర భారీ వాహనాలను అనుమతించరు. వారంతా ప్రత్యామ్నాయ మార్గాల్లో వెళ్లాలని పోలీసులు ఓ ప్రకటనలో సూచించారు.



రోడ్డుపై ప్రవహిస్తున్న మురుగునీరు

తాగునీటిలో కలుస్తున్న మురుగు

● అనారోగ్యాల బారిన పడుతున్న ప్రజలు

మియాపూర్, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): వరద నీటి కాల్వల విస్తరణ పనులతో తాగు నీరు కలుషితమై పలువురు అనారోగ్యాల బారినపడ్డారు. మియాపూర్ జేపీఎన్ నగర్‌కు ఎదురుగా ఉన్న హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ రోడ్డులో గత కొన్ని రోజులుగా వరద నీటి కాల్వ విస్తరణ పనులు జరుగుతున్నాయి. పనుల్లో భాగంగా జేసీబీలతో తవ్వించారు. వరదనీటి కాల్వ సమీపంలోనే మంజీరా పైపులైన్ ఉండటంతో నాలుగు రోజుల క్రితం ఆ పైప్‌లైన్ కొంతమేర దెబ్బతిన్నది. తాగునీరు లీక్ కావడంతో పాటు మురుగు నీరు తాగునీటి పైప్‌లైన్‌లోకి వెళుతోంది. మంజీరా నీరు కలుషితం కావడంతో ఈ నీరు తాగే పరిసర ప్రాంతాల ప్రజలు అస్వస్థతకు గురవుతున్నారని ఓ గేటెడ్ కమ్యూనిటీకి చెందిన ప్రజలు చెబుతున్నారు. మొదట్లో చిన్నారులకు విరేచనాలు, వాంతులు కాగా.. తర్వాత పెద్దలు కూడా ఇదే తరహా సమస్యలతో బాధపడినట్లు చెప్పారు. తీవ్ర అస్వస్థతకు గురైన పలువురు స్థానిక ఆస్పత్రుల్లో చేరి చికిత్స చేయించుకున్నారన్నారు. కలుషిత నీటి సరఫరాపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



సర్టిఫికెట్లు అందుకున్న యువతతో సంస్థ ప్రతినిధులు

కంప్యూటర్ శిక్షణ పూర్తి చేసుకున్న వారికి సర్టిఫికెట్లు

గచ్చిబౌలి, ఆగస్టు 31(ఆంధ్రజ్యోతి): గచ్చిబౌలి డీఎల్ఎఫ్ బిల్డింగ్‌లోని సైబేజ్ సాఫ్ట్‌వేర్ కంపెనీ కార్పొరేట్ సామాజిక బాధ్యతలో భాగంగా సైబేజ్ ఖుష్బు ప్రోగ్రాం నిర్వహించింది. ఇందులో భాగంగా ఎస్‌వీఆర్ అనంత ఆదిత్య ఫౌండేషన్ వారితో కలిసి పది, ఇంటర్, డిగ్రీ చదివిన వారికి ఉచిత కంప్యూటర్ శిక్షణ ఇచ్చారు. రెండు నెలల పాటు శిక్షణ పూర్తిచేసుకున్న వారికి ఆదివారం సైబేజ్ కంపెనీ మేనేజర్ రవిశర్మ సర్టిఫికెట్లు అందజేశారు. ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుత పరిస్థితుల్లో స్కిల్స్ లేకుండా ఉద్యోగాలు దొరకడం కష్టంగా ఉందని, కంప్యూటర్ విద్య, ఇంగ్లి‌ష్‌లో ప్రావిణ్యం ఉంటేనే ఉద్యోగ అవకాశాలు లభిస్తాయన్నారు. కార్యక్రమంలో సురేష్, ధనుంజయ్, విజయలక్ష్మి, సమీన, షోయబ్, సానియా పాల్గొన్నారు.



నియామకపత్రం అందజేస్తున్న జైళ్ల శాఖ డీజీ డాక్టర్ సౌమ్య మిశ్రా

ఖైదీల్లో పరివర్తనకే డీ-అడిక్షన్ కేంద్రాలు

● జైళ్ల శాఖ డీజీ సౌమ్య మిశ్రా

సైదాబాద్, ఆగస్టు 31(ఆంధ్రజ్యోతి): నేరాలకు పాల్పడి జైలుకు వచ్చిన వారిలో పరివర్తన తీసుకురావడమే లక్ష్యంతో జైళ్లలో డీ-అడిక్షన్ కేంద్రాలు ఏర్పాటు చేశామని జైళ్ల శాఖ డీజీ డాక్టర్ సౌమ్య మిశ్రా అన్నారు. నెల రోజుల శిక్షణ పూర్తి చేసుకున్న డీ-అడిక్షన్ సెంటర్ల సిబ్బందికి ఆదివారం చంచల్‌గూడ జైళ్లశాఖ సీకా కార్యాలయం హాల్‌లో నియామకపత్రాలను అందజేశారు. మత్తుకు బానిసైన ఖైదీలకు వైద్య చికిత్స, కౌన్సిలింగ్‌ల ద్వారా మంచి పౌరులుగా తీర్చిదిద్దే లక్ష్యంగా నాలుగు కేంద్ర కారాగారాలలో డీ-అడిక్షన్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఖైదీలు శిక్ష పూర్తి చేసుకుని బాహ్య ప్రపంచంలో వేళ్లే సమయానికి సత్ప్రవర్తన కలిగిన వారిగా తయారు చేసి సమాజానికి అందించే లక్ష్యం కోసం సిబ్బంది కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో జైళ్ల శాఖ ఐజీ మురళీబాబు, చంచల్‌గూడ జైలు సూపరింటెండెంట్ నవాబ్ శివకుమార్ గౌడ్, సీకా ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. సైదాబాద్‌లోని జువనైల్ హోం డీ అడిక్షన్ సెంటర్, ధూల్‌పేట ఎక్సైజ్ స్టేషన్, ఆశా హాస్పిటల్ బంజారా హిల్స్ ఎర్రగడ్డ మానసిక చికిత్సాలయం, బస్తీలను సందర్శించారు.


శతాబ్ది ఉత్సవాల పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న పూర్వ విద్యార్థులు

శతాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహిద్దాం

● పీవీఆర్ మున్సిపల్ హైస్కూల్ పూర్వ విద్యార్థులు

కేపీహెచ్‌బీకాలనీ, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): ఒంగోలు పీవీఆర్ మున్సిపల్ హైస్కూల్ శతాబ్ది ఉత్సవాలను చరిత్రలో నిలిచిపోయేలా ఘనంగా నిర్వహించాలని ఆ పాఠశాల పూర్వ విద్యార్థులు తీర్మానించారు. ఈ మేరకు ఆదివారం కేపీహెచ్‌బీ రావూస్ ఈఎన్‌టీ హాస్పిటల్ ఆడిటోరియంలో ప్రీ మీట్ నిర్వహించారు. ఒంగోలు పీవీఆర్ స్కూల్‌లో చదివిన వారు దేశ, విదేశాల్లో ఉన్నత స్థాయిల్లో ఉండడం ఎంతో గర్వంగా ఉందన్నారు. అనంతరం 1925-2025 మధ్య పదో తరగతి పూర్తి చేసుకున్న సుమారు 150 మంది పూర్వ విద్యార్థులు సమావేశమై శతాబ్ది ఉత్సవాల పోస్టరును ఆవిష్కరించారు. ఉత్సవాల నిర్వహణ కమిటీలను ప్రకటించారు. ప్రీ మీట్ కన్వీనర్‌గా వీరప్రతాప్, కోకన్వీనర్‌గా బేతంశెట్టి హరిబాబు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ డీజీపీ నండూరి సాంబశివరావు, రిటైర్డ్ డీఐజీ తోట వెంకటరావు, సినీ రచయిత మరుధూరి రాజా, డా.రావు, జర్నలిస్ట్ శివాజీ, ఆదిపూడి గాయత్రీ ప్రసాద్, రఘురాం, డా.పేర్ల తుని, నారా చాణక్య, శ్రీవల్లి, రాజ్యలక్ష్మి, సీతాపద్మ, అరుణ తదితరులు పాల్గొన్నారు.


హఫీజ్‌పేట్ డివిజన్ పరిధిలోని మై హోమ్ జ్యువెల్‌లో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ


వినాయక మండపంలో పూజల్లో పాల్గొన్న కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తదితరులు


గచ్చిబౌలిలో పూజల్లో పాల్గొన్న కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి తదితరులు


వివేకానందనగర్ మాధవరంనగర్ బ్లాక్-ఏ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుడి పూజలో పాల్గొన్న కార్పొరేటర్ రోజాదేవి

కొనసాగుతున్న గణేశుడి వైభవం

మియాపూర్, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): జీవితంలో ఎదురయ్యే విఘ్నాలు తొలగించి విజయాలను దరిచేర్చేవాడు వినాయకుడు అని ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. అందుకే ఎంతోమంది దేవుళ్లు ఉన్నప్పటికీ మొదట పూజలు అందుకునేది ఆయనే అన్నారు. వినాయక చవితి వేడుకల్లో భాగంగా గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నల్లగండ్ల, నల్లగండ్ల హుడా కాలనీ, అపర్ణ సైబర్ జోన్, అపర్ణ సైబర్ కమ్యూనిటీ, గోపన్‌పల్లి సోఫా కాలనీ, గోపన్‌పల్లి ఎన్టీఆర్ నగర్ కాలనీల్లోని వినాయక మండపాల్లో నిర్వహించిన పూజల్లో ఆయన పాల్గొని పూజలు చేశారు.

అన్నదానాలు, నిమజ్జనాలు..

మియాపూర్, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి నియోజకవర్గంలో వినాయక చవితి వేడుకలు వైభవంగా జరుగుతున్నాయి. గణపతి నిమజ్జనాలు, అన్నదానాలు, సాంస్కృతిక కార్యక్రమాలను అత్యంత ఘనంగా నిర్వహిస్తున్నారు. ఇప్పటికే మియాపూర్, చందానగర్, శేరిలింగంపల్లి, కొండాపూర్, మాదాపూర్, హఫీజ్ పేట, గచ్చిబౌలి, రాయదుర్గం, నానాక్ రాంగూడ, ఖానామెట్, గౌలిదొడ్డి, గోపన్‌పల్లి ప్రాంతాల్లో వేడుకలు జరుగుతున్నాయి. ఆదివారం ఒక్క రోజే నియోజకవర్గంలో అనేక చోట్ల నిర్వహించిన అన్నదాన కార్యక్రమాల్లో లక్షమందికి పైగా భక్తులు పాల్గొన్నారు. మియాపూర్ గురునాథం చెరువు, గంగారాం చెరువు, కాయధమ్మ కుంటతోపాటు నియోజకవర్గంలోని పలు చెరువుల్లో ఆదివారం వందలాది విగ్రహాలను నిమజ్జనం చేశారు.

చందానగర్ సర్కిల్ పరిధిలో..

చందానగర్, ఆగస్టు 31(ఆంధ్రజ్యోతి): వినాయక పండపాల్లో పూజలు, కొలనుల వద్ద నిమజ్జనాలు ఘనంగా కొనసాగుతున్నాయి. చందానగర్ సర్కిల్ పరిధిలోని పీజేఆర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన బేబీపాండ్, గంగారం పెద్ద చెరువు కోనేరు, గురునాథం చెరువు బేబీపాండ్, కాయిదమ్మకుంట బేబీ పాండ్, కొత్తకుంట చెరువులో కేవలం మట్టి వినాయకులకు, రేగులకుంట బేబీపాండ్, శేరిలింగంపల్లి సర్కిల్ పరిధిలోని చాకలిచెరువు బేబీపాండ్, నల్లగండ్ల చెరువు కోనేరు, డోయిన్స్‌కాలనీ చెరువు, గోపన్‌పల్లి చెరువు కోనేరు, దుర్గం చెరువ కోనేరులలో నిమజ్జనాలు చేశారు. శేరిలింగంపల్లి జంట సర్కిళ్లలో ఆదివారం నాటికి సుమారు 4,500 విగ్రహాలను నిమజ్జనం చేసినట్లు అధికారులు తెలిపారు.


వినాయక నిమజ్జనానికి తరలివచ్చిన భక్తులు

గచ్చిబౌలి డివిజన్‌లో..

రాయదుర్గం, ఆగస్టు 31(ఆంధ్రజ్యోతి): గచ్చిబౌలి డివిజన్‌లో గణపతి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఆయా కాలనీల్లో ఏర్పాటు చేసిన వినాయక మండపాల వద్ద ప్రత్యేక పూజలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. గచ్చిబౌలి హుడాకాలనీ, అపర్ణ సైబర్‌జోన్ ప్రాంతాల్లో పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. గచ్చిబౌలి కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి గణనాథుడికి పూజలు చేశారు.


నిమజ్జనానికి తరలివెళ్తూ..

హైదర్‌నగర్, ఆల్విన్‌కాలనీల్లో..

హైదర్‌నగర్, ఆగస్టు 31(ఆంధ్రజ్యోతి): హైదర్‌నగర్, ఆల్విన్‌కాలనీ, వివేకానందనగర్ డివిజన్‌లలో గణనాథుడికి వైభవంగా పూజలు నిర్వహిస్తున్నారు. వివేకానందనగర్ డివిజన్ ఏఎస్‌రాజునగర్, రామకృష్ణనగర్‌లో వినాయక మండపాల వద్ద ఆదివారం ఎమ్మెల్యే గాంధీ ప్రత్యేక పూజలు నిర్వహించారు. వివేకానందనగర్ మాధవరం నగర్‌కాలనీ బ్లాక్-ఏలో కార్పొరేటర్ మాధవరం రోజాదేవి, రంగారావు, ఆల్విన్ కాలనీ డివిజన్ ఎంఎల్ఎన్‌గార్డెన్ వద్ద టీడీపీ రాష్ట్ర మాజీ కార్యనిర్వాహక కార్యదర్శి పాతూరి వెంకట్రావు, పీజేఆర్‌నగర్ వినాయక మండపం వద్ద డివిజన్ అధ్యక్షుడు మారెళ్ల శ్రీనివాసరావు, ఆల్విన్‌కాలనీ డివిజన్ కాకతీయనగర్‌లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జిల్లా గణేష్‌నేత స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు.


పూజల్లో పాల్గొన్న ఉరిటి వెంకట్రావు, వసుంధర దంపతులు


కూకట్‌పల్లి ఏఎస్‌రాజునగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడి లడ్డూను రూ.1.90లక్షలకు దక్కించుకున్న శిరీష, సంధ్య, సురేఖ, సంతోషి, స్వాతి, శ్రీవల్లి, రమ్య, ప్రియాంక, రిషిక మిత్ర బృందం


గణపతి విగ్రహాన్ని నిమజ్జనం చేస్తున్న దృశ్యం


వినాయకుడి మండపం వద్ద ఉత్సాహంగా నృత్యాలు చేస్తున్న చిన్నారులు


ఆల్విన్‌కాలనీ డివిజన్ ఎంఎల్ఎన్ గార్డెన్ వద్ద పూజల్లో పాల్గొన్న టీడీపీ నేత పాతూరి వెంకట్రావు


పీజేఆర్‌నగర్‌లో గణపతి పూజలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు మారెళ్ల శ్రీనివాసరావు


గుంతలు ఏర్పడి ప్రమాదకరంగా మారిన దీప్తిశ్రీనగర్ రేగులగుంట రోడ్డు


చందానగర్ ప్రధాన రహదారి పరిస్థితి..

అధ్వాన రోడ్లతో అవస్థలు

మియాపూర్, ఆగస్టు 31(ఆంధ్రజ్యోతి): ఇటీవల కురిసిన వర్షాలకు రోడ్లు కొట్టుకుపోయాయి. దీంతో ఆ రోడ్లపై రాకపోకలు సాగించే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వాహనదారులు పడుతున్న ఇబ్బందులు చూస్తున్న ట్రాఫిక్ పోలీసులు స్వయంగా మట్టి తీసుకొచ్చి గుంతలు పుడుస్తున్నా హైడ్రా జీహెచ్ఎంసీ మాత్రం చేతులెత్తేసినట్లు కనిపిస్తుంది. శేరిలింగంపల్లి నియోజకవర్గంలో చందానగర్ స్వాగత్ హోటల్ వద్ద దీప్తిశ్రీనగర్ రేగులకుంట రోడ్డు బొల్లారం హెచ్‌డీఎఫ్‌సీ రోడ్డు, ప్రశాంత్‌నగర్ రోడ్డు, పీజేఆర్ రోడ్డు పూర్తిగా దెబ్బతిన్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి అధ్వానంగా ఉన్న రోడ్లకు మరమ్మతులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.


బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వడ్డేపల్లి రాజేశ్వరరావును హౌస్ అరెస్టు చేసిన పోలీసులు



వివేకానందనగర్‌లో రాహుల్‌గాంధీ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీజేపీ నాయకులు

రాహుల్ వ్యాఖ్యలపై బీజేపీ నేతల నిరసన

హైదర్‌నగర్, ఆగస్టు 31(ఆంధ్రజ్యోతి): ప్రధాని మోదీ తల్లిపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ రాష్ట్ర పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు నిరసన కార్యక్రమంలో పాల్గొనేందుకు వెళ్తున్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వడ్డేపల్లి రాజేశ్వరరావును కూకట్‌పల్లి పోలీసులు హౌస్ అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరికీ నిరసన వ్యక్తం చేసే హక్కు ఉందన్నారు. అసభ్యకర వ్యాఖ్యలు చేసిన రాహుల్ గాంధీపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

రాహుల్ దిష్టిబొమ్మ దహనం..

రాహుల్ గాంధీ వ్యాఖ్యలకు నిరసనగా వివేకానందనగర్ డివిజన్ అధ్యక్షుడు డాక్టర్ ఎన్.వంశీరెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర బీజేపీ మాజీ అధికార ప్రతినిధి కొరదాల నరేష్ మాట్లడుతూ.. బిహార్ ఎన్నికల ప్రచారంలో రాహుల్ గాంధీ ప్రధాని మోదీ తల్లిపై చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నామని, రాహుల్ వెంటనే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రంగారెడ్డి అర్బన్ జిల్లా కార్యదర్శి కల్యాణి, దుర్గాప్రసాద్, పార్టీ సీనియర్ నాయకులు సుదర్శన్‌రావు, భాస్కర్‌గౌడ్, గోపాలరావు తదితరులు పాల్గొన్నారు.

వడ్డెరుల సంక్షేమానికి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

రాంనగర్, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): వడ్డెరుల సంక్షేమానికి వెయ్యి కోట్లతో ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని తెలంగాణ రాష్ట్ర వడ్డెర సంఘం చైర్మన్ శివరాత్రి ఐలమల్లు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వడ్డెరులను బీసీ జాబితా నుంచి ఎస్టీ జాబితాలో చేర్చాలన్నారు. ఆదివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర వడ్డెర సంఘం చారిటబుల్ ట్రస్ట్ గౌరవ అధ్యక్షుడు పిట్ల మల్లేష్ ఆధ్వర్యంలో వడ్డెర సంఘం వార్షిక సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పనులలో వడ్డెర కాంట్రాక్టర్లకు 25 శాతం కేటాయించాలని తదితర డిమాండ్లను నేరవేర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం నేతలు వేముల శ్రీనివాస్, శివరాత్రి మల్లేష్, బోదాసు నర్సింహ, దేవదాసు వెంకటేష్, ఉమ, రాజమ్మ, పద్మ, శారద తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న తెలంగాణ రాష్ట్ర వడ్డెర సంఘం చైర్మన్ శివరాత్రి ఐలమల్లు

డ్రంకెన్ డ్రైవ్‌లో పట్టుబడిన 12 మందికి జైలు శిక్ష

● 205 మందికి జరిమానా

హైదరాబాద్ సిటీ, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): మద్యం తాగి వాహనాలు నడిపే వారిపై సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ ఉక్కుపాదం మోపుతోంది. ఇటీవల నిర్వహించిన డ్రంకెన్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడిన వారిలో 12 మందికి న్యాయస్థానం జైలు శిక్ష విధించింది. ఈ విషయాన్ని సైబరాబాద్ పోలీసులు ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నెల 25 నుంచి 30 వరకు నిర్వహించిన తనిఖీల్లో మొత్తం 319 కేసులు నమోదు కాగా.. అందులో 217 కేసులను విచారించిన కోర్టు 205 మందికి జరిమానా, 12 మందికి నాలుగు రోజుల పాటు జైలు శిక్ష విధిస్తూ తీర్పునిచ్చిందని వెల్లడించారు. సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోని 16 ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ల పరిధిలో చేపట్టిన స్పెషల్ డ్రైవ్‌లో అత్యధికంగా మియాపూర్‌లో 41, షాద్‌నగర్‌లో 38, రాజేంద్రనగర్, శంషాబాద్‌లో 32 కేసులు నమోదయ్యాయి. మిగతా పోలీస్‌స్టేషన్ల పరిధిలో తక్కువ సంఖ్యలో కేసులు నమోదయ్యాయని పోలీసులు తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లోనూ మద్యం తాగి వాహనాలు నడపొద్దని సూచించారు. తనిఖీల్లో పట్టుబడితే జరిమానాతో పాటు జైలు శిక్ష తప్పదని హెచ్చరించారు.


అసోసియేషన్ నూతన కార్యవర్గ సభ్యులు

రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక

కేపీహెచ్‌బీకాలనీ, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): వివేకానందనగర్ కాలనీ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా చంద్రారెడ్డి ఎన్నికయ్యారు. ఈ మేరకు ఆదివారం కాలనీ సర్వ సభ్య సమావేశాన్ని యోగా హాల్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. నూతన ఉపాధ్యక్షుడిగా సత్యనారాయణ, కార్యదర్శిగా ఎన్‌వీ సూర్యప్రకాషరావు, కోశాధికారిగా వెంకటేశ్వర్‌రెడ్డి, డైరెక్టర్లుగా రవికుమార్, కేఎస్ఎన్ రాజు, కమలాకర్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, రాజయ్య, శంకర్‌రావు, నారాయణ్‌పటేల్ ఎన్నికయ్యారు. నూతన అధ్యక్షుడు చంద్రారెడ్డి మాట్లాడుతూ అందరిని సమన్వయం చేసుకుంటూ కాలనీ అభివృద్ధికి కృషి చేస్తానని చెప్పారు. తన నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

నాజరెన్ గ్రామర్ స్కూల్ కమిటీని ధ్రువీకరించాలి

● దళిత క్రైస్తవ సంఘం నాయకులు

కూకట్‌పల్లి, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): నాజరెన్ గ్రామర్ స్కూల్ కమిటీని సొసైటీ చట్ట ప్రకారం ధ్రువీకరించాలని దళిత క్రైస్తవ సంఘం నాయకులు జేఆర్ సురేశ్, ఓబులేశ్‌లు కోరారు. కూకట్‌పల్లి ప్రశాంత్‌నగర్ జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయ సమీపంలో ఆదివారం వారు విలేకరులతో మాట్లాడారు. 2018లో కమిటీ సభ్యులను మచ్చిక చేసుకున్న జోజ్ లక్ష్మారెడ్డి 2025లో అమెండ్‌మెంట్స్‌ను ఫోర్జరీ సంతకాలతో కూకట్‌పల్లిలోని జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయంలో అందించారని అన్నారు. జిల్లా రిజిస్ట్రార్ సొసైటీ అమెండ్‌మెంట్స్‌ను తాత్కాలికంగా నిలుపదల చేసి అక్రమార్కులకు పరోక్షంగా సహకరిస్తున్నారని వారు ఆరోపించారు. సొసైటీ సభ్యులు ఇప్పటికే సుమారు రూ.94లక్షల నిధులు దుర్వినియోగం చేశారని, సమగ్ర విచారణ చేసి సొసైటీకి న్యాయం చేయాలని వారు కోరారు.

క్వారీ గుంతలో శవమై తేలిన బాలుడు

పేట్‌బషీరాబాద్, ఆగస్టు 31(ఆంధ్రజ్యోతి): స్నేహితులతో కలిసి ఇంటి నుంచి బయటకు వెళ్లిన ఓ యువకుడు రెండు రోజుల తర్వాత క్వారీ గుంతలో శవమై తేలాడు. పేట్‌బషీరాబాద్ పోలీసుల కథనం ప్రకారం.. కరీంనగర్ జిల్లాకు చెందిన మహ్మద్ జాఫర్ ఐదేళ్ల క్రితం కుటుంబ సభ్యులతో కలిసి నగరానికి వచ్చి హస్మత్‌పేటలో ఉంటూ నిమ్మకాయల వ్యాపారం చేస్తున్నాడు. ఇతని కుమారుడు మహ్మద్ షాహీద్ (17) కూడా వ్యాపారం చేస్తాడు. రెండు రోజుల క్రింతం స్నేహితులతో కలిసి ఇంటి నుంచి బయటకు వెళ్లిన షాహీద్ తిరిగి రాలేదు. కాగా, శనివారం రాత్రి కొంపల్లి మున్సిపాలిటీలోని జయభేరి క్వారీ గుంతలో శవమై కనిపించాడు. స్థానికుల 100కు డయల్ చేసి సమాచారం ఇవ్వగా పోలీసులు వచ్చి గజ ఈతగాళ్లు, ఎన్‌డీఆర్ఎఫ్ బృందాల సహాయంతో మృతదేహాన్ని బయటకు తీయించారు. తల్లిదండ్రుల ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేశారు.

వెంకటసాయిహోమ్స్‌లో

రూ. 3.11 లక్షలు పలికిన లడ్డూ


కాకర్ల సాంబశివరావుకు లడ్డూను అందజేస్తున్న దృశ్యం

నిజాంపేట, అగస్టు 31 (ఆంధ్రజ్యోతి): నిజాంపేట మున్సిపాలిటీ పరిధిలోని వెంకట సాయిహోమ్స్‌లో ఆదివారం లడ్డూ వేలం పాట పోటా పోటీగా సాగింది. కాకర్ల సాంబశివరావు అనే వ్యక్తి లడ్డూను రూ. 3,11,000కు దక్కించు కున్నారు. కార్యక్రమంలో గుంటుపల్లి వంశీ కృష్ణ, కోటపాటి రమేష్, డాక్టర్ నరసింహారావు, ధర్మారావు, శ్రీనివాస్, మురళి, హనుమంత్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, రావుపాటి శేషగిరి, కాలనీ వాసులు పాల్గొన్నారు.

మిథిలానగర్‌లో రూ. లక్షా 116


మిథిలానగర్‌లో కల్చరల్ అసోసియేషన్ వినాయకుడి మండపం వద్ద లడ్డూను లక్షా 116 రూపాయలకు దక్కించుకున్న వెంకట రవీంద్ర, సృజనలు.


మైత్రి లేక్వ్యూ అపార్టుమెంట్స్ లడ్డూను పాడుకున్న ఐదుగురు సభ్యుల బృందం

'మైత్రి లేక్వ్యూ' లడ్డూ రూ. 60,116

దుండిగల్, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి) : ప్రగతినగర్ లేక్వ్యూ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తొలిసారిగా ఈ ఏడాది వినాయక చవితి ఉత్సవాలు నిర్వహించారు. ఇక్కడ ఏర్పాటు చేసిన మండపంలో ఐదు రోజుల పాటు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి ఆదివారం విగ్రహాన్ని నిమజ్జనం చేశారు. అంతకు ముందు లడ్డూను వేలం వేయగా, మైత్రి లేక్వ్యూ అపార్టుమెంట్‌వాసులు సంజయ్, ప్రదీప్, వెంకటేష్, రాఘవేంద్రరావు, గౌతమ్, రాహుల్ కలిసి రూ. 60,116లకు దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణారెడ్డి, శాస్త్రి, సంజయ్, జీఎస్‌కే చౌదరి, ప్రదీప్, లేక్వ్యూ కాలనీ యూత్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.


మోదీ ప్రసంగాన్ని వీక్షిస్తున్న బీజేపీ నాయకులు

'మన్ కీ బాత్'ను వీక్షించిన బీజేపీ నాయకులు

పేట్‌బషీరాబాద్, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి) : ప్రధాని నరేంద్రమోదీ తన మనసులోని మాటను దేశ ప్రజలకు తెలియజేసే 'మన్ కీ బాత్' 125 కార్యక్రమాన్ని కొంపల్లిలోని బీజేపీ కార్యాలయంలో ఆ పార్టీ నాయకులు టీవీలో వీక్షించారు. మోదీ తన ప్రసంగంలో క్రీడారంగంలో కీలక ప్రయోగాలు, మారుమూల ప్రాంతాల క్రీడాకారులకు ప్రోత్సాహం, ప్రకృతి విపత్తుల సమయంలో సహాయం, వినాయక పండుగ, తెలంగాణ విమోచన దినోత్సవం గురించి ప్రస్తావిస్తూ, వాటిలో విజయాలను క్లుప్తంగా వివరించారని బీజేపీ నాయకులు తెలిపారు. 'మన్ కీ బాత్'ను వీక్షించిన వారిలో బీజేపీ కొంపల్లి పట్టణ అధ్యక్షుడు పి. సతీష్ సాగర్, జిల్లా ఉపాధ్యక్షులు రాజిరెడ్డి, రాష్ట్ర మహిళా మోర్చా అధికార ప్రతినిధి సరితారావు. జిల్లా కౌన్సిల్ సభ్యులు జనార్ధన్‌రెడ్డి, అసెంబ్లీ కో-కన్వీనర్ శివాజీరాజ్, పట్టణ ప్రధాన కార్యదర్శి మధు, కోశాధికారి మహేందర్ అన్నారు.



ఏసీపీ, సీఐలను సన్మానిస్తున్న యువకుల కుటుంబ సభ్యులు

ఇద్దరి ప్రాణాలు కాపాడిన పోలీసులకు సత్కారం

జీడిమెట్ల, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ ఇద్దరు యువకులను జీడిమెట్ల పోలీసులు సకాలంలో ఆసుపత్రికి తరలించి వారి ప్రాణాలను కాపాడారు. దీంతో వారి కుటుంబ సభ్యులు జీడిమెట్ల పోలీసులను కలిసి కృతజ్ఞతలు తెలిపి ఘనంగా సన్మానించారు. వివరాలు.. షాపూర్‌నగర్‌కు చెందిన భానుకిరణ్(22), శివ(19) గత జూన్ 28వ తేదీన బైక్‌పై వస్తుండగా, జీడిమెట్ల పోలీస్‌స్టేషన్ సమీపంలో ఆర్టీసీ బస్సు ఢీకొట్టింది. రక్తపుమడుగులో రోడ్డుపై పడి ఉన్న ఇద్దరినీ సీఐ గడ్డం మల్లేష్, ఇతర సిబ్బంది సకాలంలో ఆసుపత్రికి తరలించారు. బతకడం కష్టమనుకున్న ఇద్దరూ రెండు నెలల తర్వాత కోలుకుని డిశ్చార్జ్ అయ్యారు. ఈ నేపథ్యంలో యువకుల తల్లిదండ్రులు ఆదివారం జీడిమెట్ల పోలీస్‌స్టేషన్‌కు వచ్చి బాలానగర్ ఏసీపీ పి.నరేష్ రెడ్డి, సీఐ గడ్డం మల్లేష్‌లను శాలువాలతో సత్కరించారు. తమ పిల్లల ప్రాణా లను కాపాడిన మిమ్మల్ని ఎప్పటికీ మరచిపోలేమంటూ సీఐకి, ఇతర సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

పేరు గొప్ప.. ఊరు దిబ్బ!

● జర్నలిస్టు కాలనీలో పని చేయని వీధి దీపాలు

● రాత్రిపూట రాకపోకలకు జనం అవస్థలు

నిజాంపేట, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి) : 'పేరు గొప్ప.. ఊరు దిబ్బ' అన్నట్టుగా ఉంది నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ జర్నలిస్టు కాలనీ పరిస్థితి. కనీసం వీధి దీపాలు వెలుగని పరిస్థితి కాలనీలో నెలకొంది. రాత్రి అయిందంటే అంధకారం రాజ్యమేలుతోంది. వ్యక్తిగత గృహాలతో పాటు అపార్ట్‌మెంట్‌లు ఇక్కడ అనేకం వెలిశాయి. జనాభాతో పాటు వాహనాల రాకపోకలు పెరిగాయి. వివిధ రంగాల్లో స్థిరపడిన వారు 24 గంటల పాటు ఇక్కడి నుంచి రాకపోకలు సాగిస్తుంటారు. ముఖ్యంగా సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు, షిఫ్టుల మేరకు అర్ధరాత్రి తర్వాత కాలనీలోని తమ ఇళ్లకు చేరుకోవాలంటే వీధి దీపాలు లేక ఇబ్బందులు పడుతున్నారు. కాలనీలో ఒక వైపు కొండలు, మరోవైపు అటవీ ప్రాంతాన్ని తలపించేలా పెరిగిన చెట్లు, వాటి నుంచి వస్తున్న విషసర్పాలు కాలనీల్లో సంచారం చేస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి. మరోవైపు దొంగల భయం కూడా వెంటాడుతోంది. గతంలో పట్టపగలే దొంగతనాలు జరిగిన ఘటనలు కూడా ఉన్నాయి. కాలనీలో ఉన్న చెర్ల ఎల్లమ్మ లక్ష్మీ గణపతి ఆలయాలకు వెళ్లే భక్తులు రాత్రి సమయంలో ఇబ్బంది పడుతున్నారు. ఈ వీధి దీపాల విషయాన్ని మున్సిపల్ కార్పొరేషన్ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ప్రయోజనం లేకుండా పోయిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. తాము అన్ని రకాల పన్నులు చెల్లిస్తున్నా వసతుల కల్పనలో మాత్రం అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని కాలనీవాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత విభాగం ఉన్నతాధికారులు వీధి దీపాలకు మరమ్మతులు చేయించాలని, లేదా కొత్తవి ఏర్పాటు చేయాలని జర్నలిస్టు కాలనీ వాసులు కోరుతున్నారు.


దూలపల్లిలోని అశోక అల మైసన్ విల్లాస్‌లోని మండపం వద్ద మహిళా భక్తులు


వినాయక పూజల్లో పాల్గొన్న నియోకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ కొలన్ హన్మంత్‌రెడ్డి, నాయకులు కొలన్ శ్రీనివాస్‌రెడ్డి, నర్సింహారెడ్డి తదితరులు


బాచుపల్లిలోని నారాయణరెడ్డి కాలనీలోని మారుతీ ఎలైట్ వద్ద పూజల్లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు వై.రాజిరెడ్డి


సూరారంలో పూజల్లో పాల్గొన్న కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ తదితరులు

ప్రత్యేక పూజలు.. అన్నదానాలు

● పోటా పోటీగా లడ్డూ వేలం పాటలు

● మండపాల వద్ద ఉట్టికొట్టిన యువకులు

కుత్బుల్లాపూర్ జోన్‌బృందం, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలో వినాయక నవరాత్రి ఉత్సవాలు 5వ రోజైన ఆదివారం ఘనంగా జరిగాయి. కాలనీలు, బస్తీల్లో నెలకొల్పిన మండపాల వద్ద నిర్వాహకులు, భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. పలు మండపాల వద్ద అన్నదానం చేశారు. రాజకీయ నాయకులు తమ ప్రాంతాల్లోని మండపాలను సందర్శించి పూజల్లో పాల్గొన్నారు. కొన్నిచోట్ల గణేశ్ నిమజ్జనాల సందర్భంగా చిన్నారులు, యువకులు ఉట్టి కొట్టి ఉత్సాహంగా సంబురాలు జరుపుకున్నారు. ఇలా ఉండగా, కుత్బుల్లాపూర్ సర్కిల్ కార్యాలయం సమీపంలో ఏర్పాటు చేసిన కొలనులో ఆదివారం సాయంత్రం వరకు 255 విగ్రహాలను నిమజ్జనం చేసినట్టు అధికారులు తెలిపారు.


గణపయ్యకు చివరి పూజలు చేస్తున్న భక్తులు


వినాయకుడిని నిమజ్జనం చేసేందుకు తీసుకెళ్తున్న బాలుడు


నిజాంపేట 7వ డివిజన్‌లో గణపతి పూజల్లో పాల్గొన్న మాజీ డిప్యూటీ మేయర్ ధన్‌రాజ్ యాదవ్, మాజీ కార్పొరేటర్ ప్రణయ్


ఎంఎన్‌రెడ్డి నగర్‌లో పూజల్లో పాల్గొన్న మేడ్చల్ బీజేపీ అర్బన్ జిల్లా కార్యదర్శి భరత్ సింహారెడ్డి


సంజయ్‌గాంధీనగర్ వినాయక మండపంలో.. మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్ తదితరులు


జీడిమెట్ల గ్రామంలో పూజల్లో పాల్గొన్న మహిళలు, చిన్నారులు


దేవేందర్‌నగర్‌లోని మజ్దూర్ నగర్‌లోని మండపంలో కాలనీ అసోసియేషన్ సభ్యులు


గాజులరామారం డివిజన్‌లో పూజల్లో పాల్గొన్న కేకేఎం ట్రస్ట్ చైర్మన్ కూన శ్రీనివాస్‌గౌడ్


దొమ్మర పోచంపల్లిలో గణేశుడిని నిమజ్జనం చేస్తున్న మాజీ వార్డు సభ్యులు శ్యామ్‌గౌడ్ కుటుంబ సభ్యులు


సారే గూడెం వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నదానం


జగద్గిరినగర్‌లో అన్నదానాన్ని ప్రారంభించిన బీజేపీ నాయకుడు శేఖర్‌యాదవ్


దూలపల్లి రామాలయం వద్ద అన్నదానాన్ని ప్రారంభించిన బూర్గుబావి సత్యనారాయణ


గాయత్రినగర్‌లోని మండపం వద్ద అన్నదానం చేస్తున్న మాజీ కౌన్సిలర్ శంభీపూర్ కృష్ణ, మహేందర్ యాదవ్


కుత్బుల్లాపూర్ సర్కిల్ కార్యాలయం కొలనులో వినాయకుడిని నిమజ్జనం చేస్తున్న సిబ్బంది

వడ్డెర కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

● వడ్డెర సంఘం చైర్మన్ శివరాత్రి ఐలమల్లు

రాంనగర్, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): వడ్డెరుల సంక్షేమానికి వెయ్యి కోట్లతో ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని తెలంగాణ రాష్ట్ర వడ్డెర సంఘం చైర్మన్ శివరాత్రి ఐలమల్లు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వడ్డెరులను బీసీ జాబితా నుంచి ఎస్టీ జాబితాలో చేర్చాలన్నారు. ఆదివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర వడ్డెర సంఘం చారిటబుల్ ట్రస్ట్ గౌరవ అధ్యక్షుడు పిట్ల మల్లేష్ ఆధ్వర్యంలో వడ్డెర సంఘం వార్షిక సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పనులలో వడ్డెర కాంట్రాక్టర్లకు 25 శాతం కేటాయించాలని తదితర డిమాండ్లను నేరవేర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం నేతలు వేముల శ్రీనివాస్, శివరాత్రి మల్లేష్, బోదాసు నర్సింహ, దేవదాసు వెంకటేష్, ఉమ, రాజమ్మ, పద్మ, శారద తదితరులు పాల్గొన్నారు.



నియామకపత్రం అందజేస్తున్న జైళ్ల శాఖ డీజీ డాక్టర్ సౌమ్య మిశ్రా

ఖైదీల్లో పరివర్తనకే డీ-అడిక్షన్ కేంద్రాలు

● జైళ్ల శాఖ డీజీ సౌమ్య మిశ్రా

సైదాబాద్, ఆగస్టు 31(ఆంధ్రజ్యోతి): నేరాలకు పాల్పడి జైలుకు వచ్చిన వారిలో పరివర్తన తీసుకురావడమే లక్ష్యంతో జైళ్లలో డీ-అడిక్షన్ కేంద్రాలు ఏర్పాటు చేశామని జైళ్ల శాఖ డీజీ డాక్టర్ సౌమ్య మిశ్రా అన్నారు. నెల రోజుల శిక్షణ పూర్తి చేసుకున్న డీ-అడిక్షన్ సెంటర్ల సిబ్బందికి ఆదివారం చంచల్‌గూడ జైళ్లశాఖ సీకా కార్యాలయం హాల్‌లో నియామకపత్రాలను అందజేశారు. మత్తుకు బానిసైన ఖైదీలకు వైద్య చికిత్స, కౌన్సిలింగ్‌ల ద్వారా మంచి పౌరులుగా తీర్చిదిద్దే లక్ష్యంగా నాలుగు కేంద్ర కారాగారాలలో డీ-అడిక్షన్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఖైదీలు శిక్ష పూర్తి చేసుకుని బాహ్య ప్రపంచంలో వేళ్లే సమయానికి సత్ప్రవర్తన కలిగిన వారిగా తయారు చేసి సమాజానికి అందించే లక్ష్యం కోసం సిబ్బంది కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో జైళ్ల శాఖ ఐజీ మురళీబాబు, చంచల్‌గూడ జైలు సూపరింటెండెంట్ నవాబ్ శివకుమార్ గౌడ్, సీకా ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. సైదాబాద్‌లోని జువనైల్ హోం డీ అడిక్షన్ సెంటర్, ధూల్‌పేట ఎక్సైజ్ స్టేషన్, ఆశా హాస్పిటల్ బంజారాహిల్స్ ఎర్రగడ్డ మానసిక చికిత్సాలయం, బస్తీలను సందర్శించారు.




నిన్న: పేరుకుపోయిన చెత్త (ఫైల్) నేడు: చెత్తను తొలగించిన దృశ్యం

రోడ్డుపై చెత్త తొలగింపు

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

కుత్బుల్లాపూర్, ఆగస్టు (ఆంధ్రజ్యోతి) : కుత్బుల్లాపూర్ సర్కిల్ అంబేడ్కర్‌నగర్‌లో రోడ్డు పక్కన పేరుకుపోయిన చెత్తతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యపై ఆదివారం ఆంధ్రజ్యోతిలో "పారిశుధ్య నిర్వహణ అస్తవ్యస్తం' అనే శీర్షికన ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. రోడ్డుపై పేరుకుపోయిన చెత్తను తొలగించారు. దీంతో సమస్యను పరిష్కరించడంతో సహకరించిన ఆంధ్రజ్యోతికి స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు

కాలనీల్లో వీధి కుక్కల స్వైరవిహారం

● భయాందోళనలు వ్యక్తం చేస్తున్న జనం

పేట్‌బషీరాబాద్, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి) : రోజు రోజుకు వీధి కుక్కల బెడద తీవ్రం అవుతుంది. జీడిమెట్ల డివిజన్‌లోని హెచ్ ఏ ఎల్ రాఘవేంద్ర కాలనీ, వసంత విహార్, ఎంఎన్‌రెడ్డినగర్-1,2, వివేకానంద్ నగర్, వెంకన్న హిల్స్, శ్రీనివాస్‌నగర్ తదితర ప్రాంతా ల్లోని వీధుల్లో ఒంటరిగా వెళ్లాలంటేనే ప్రజలు భయపడుతున్నారు. గుంపులు గుంపులుగా తిరుగా చిన్నా, పెద్దా అనే తేడా లేకుండా దాడులకు పాల్పడుతున్నాయి. వాహనాల వెంట పడుతుండడంతో రోడ్డు ప్రమాదాలు సైతం జరుగుతున్నాయి. శునకాలను చూసి వాహనాలను వేగంగా నడిపినా వెంటపడుతూ దాడి చేస్తున్నాయి. చిన్నారులైతే వారి తల్లి దండ్రులు ఉంటేనే బయటకు వెళ్లవలసిన పరిస్థితి వస్తుందని ఆ ప్రాంతా వాసులు ఆరోపిస్తున్నారు. అధికారులు స్పందించి, ఈ ప్రాంతాల్లోని శునకాలను తీసుకు వెళ్లాలని స్థానికులు కోరుతున్నారు.


శ్రీనివాసనగర్‌లో గుంపులుగా తిరుగుతున్న వీధి కుక్కలు

బాపూనగర్‌లో..

కుత్బుల్లాపూర్, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి) : కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిధిలోని బాపూనగర్‌లో వీధి కుక్కలు పెరిగిపోయాయి. బాపూనగర్, బాల్‌రెడ్డినగర్‌లలో రోడ్లపై కుక్కలు తిరుగుతూ వచ్చి పోయేవారిని వెంబడిస్తున్నాయి. దీంతో వాహనదారులు, పాదచారులు భయాందోళనకు గురవుతున్నారు. కుక్కలు తిరుగకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ప్రజలు కోరుతున్నారు.


బాపూనగర్‌లో రోడ్డుపై తిరుగుతున్న కుక్కలు

ప్రధానిని ఉద్దేశించి అనుచిత వ్యాఖ్యలు తగదు: బీజేపీ

నిజాంపేట, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి) : ప్రధాని నరేంద్ర మోదీ మాతృమూర్తిపై కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ అనుచిత వ్యాఖ్యలు చేయడంపై బీజేపీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. దుండిగల్ మున్సిపల్ బీజేపీ అధ్యక్షుడు పీసరి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం గండిమైసమ్మ చౌరస్తాలో రాహుల్ గాంధీ దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ, దేశ ప్రధాని నుద్దేశించి ఇలా మాట్లాడటం తగదని, అనుచిత వ్యాఖ్యలు చేసే ముందు తమ స్థాయిని గుర్తించుకోవాలని హెచ్చరించారు. కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి విఘ్నేశ్వరాచారి, నాయకుడు గోనె మల్లారెడ్డి, మాజీ సర్పంచ్ కొమ్ము మంగమ్మ, సీతారామ్‌రెడ్డి, భాను ప్రసాద్, రోజా, ఆకుల విజయ్, యశ్వంత్‌పటేల్ ఉన్నారు.

క్వారీ గుంతలో శవమై తేలిన బాలుడు

పేట్‌బషీరాబాద్, ఆగస్టు 31(ఆంధ్రజ్యోతి) : స్నేహితులతో కలిసి ఇంటి నుంచి బయటకు వెళ్లిన ఓ బాలుడు రెండు రోజుల తర్వాత క్వారీ గుంతలో శవమై తేలాడు. పేట్‌బషీరాబాద్ పోలీసుల కథనం ప్రకారం.. కరీంనగర్ జిల్లాకు చెందిన మహ్మద్ జాఫర్ ఐదేళ్ల క్రితం జీవనోపాధి కోసం కుటుంబ సభ్యులతో కలిసి నగరానికి వచ్చి హస్మత్‌పేటలో నివాసముంటూ నిమ్మకాయల వ్యాపారం చేస్తున్నాడు. ఇతని కుమారుడు మహ్మద్ షాహీద్ (17) కూడా వ్యాపారం చేస్తాడు. రెండు రోజుల క్రింతం స్నేహితులతో కలిసి ఇంటి నుంచి బయటకు వెళ్లిన షాహీద్ తిరిగి రాలేదు. కాగా, శనివారం రాత్రి కొంపల్లి మున్సిపల్‌లోని జయభేరి క్వారీ గుంతలో శవమై కనిపించాడు. స్థానికుల 100కు డయల్ చేసి సమాచారం ఇవ్వడంతో పోలీసులు ఘటనా స్థలానికి వచ్చి గజఈతగాళ్లు, ఎస్‌డీఆర్‌ఎఫ్ బృందాల సహాయంతో మృతదేహాన్ని గుంత నుంచి బయటకు తీయించారు. మృతదేహం వద్ద దొరికిన ఫోన్ ద్వారా తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. రెండు రోజుల క్రితమే షాహీద్ క్వారీ గుంతలో పడి చనిపోయి ఉంటాడని పోలీసులు భావిస్తున్నారు. యువకుడి మృతికి గల కారణాలపై ఆరా తీస్తున్నారు. తల్లిదండ్రుల ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.


అంబేడ్కర్‌నగర్‌లో ప్రమాదకరంగా ఉన్న తీగలు


ద్వారకానగర్‌లో నేలపై వేలాడుతున్న తీగలు

● ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద కిందకు వేలాడుతున్న తీగలు

● పట్టించుకోని విద్యుత్ అధికారులు ● భయాందోళనలో స్థానికులు

ప్రమాదం జరిగితేనే స్పందిస్తారా?

కుత్బుల్లాపూర్, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు ప్రమాదకరంగా ఉన్నాయి. కొన్ని చోట్ల ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద తీగలు కిందికి వేలాడుతుండగా, మరికొన్ని ప్రాంతా ల్లో వర్షం వస్తే వరద నీటిని తీగలు తాకుతున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. డివిజన్ పరిధిలోని మాణిక్యనగర్, మహేంద్రనగర్, ద్వార కానగర్ తదితర ప్రాంతాల్లో ఈ సమస్య తీవ్రంగా ఉంది. తీగలను సరి చేయాల్సిన విద్యుత్ అధికారులు పట్టించుకోవడం లేదు. అధికారుల నిర్లక్ష్యం తమ పాలిట శాపంగా మారనుందని, ప్రమాదం జరిగితేనే స్పందిస్తారా? అని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్ శాఖ ఉన్నతాధికారులైనా ప్రమాదాలు జరగకముందే విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.


మహేంద్రనగర్‌లో కిందికి వేలాడుతున్న తీగలు